భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

2, డిసెంబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

# ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ



**భారత్ సమాచార్, రంగారెడ్డి జిల్లా:** శేరిలింగంపల్లి నియోజకవర్గం, భారతి నగర్ డివిజన్, ఓల్డ్ MIG కాలనీ పోచ్చమ్మ దేవాలయం సమీపంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ అధ్వర్యంలో శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామి పూజలు భక్తులలో ఆధ్యాత్మిక శాంతిని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని వారు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పూజలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అయ్యప్పను కొలిచారు.

© 2025 Bharath Samachar